క్లుప్తంగా

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం



బిచ్కుంద: రైతులు పండించిన ప్రతి శనగ గింజ కొనుగోలు చేస్తామని ఎంపీపీ అశోక్ పటేల్, సొసైటీ చైర్మన్ బాలు శ్రీహరి అన్నారు. శుక్రవారం బిచ్కుంద సొసైటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు ప్రతిపాదనల మేరకు మండలంలో 2,454 మంది రైతుల నుంచి 31,990 క్వింటాళ్ల శనగలను కొనుగోలు చేశామని, ఇంకా ఆరు వేల క్వింటాళ్లు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాగనాథ్ పటేల్, సొసైటీ వైస్ చైర్మన్ యాదవరావు, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రావు, రాంచందర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

కుర్మ సంఘం భవనాలు నిర్మించుకోవాలి



భిక్కనూరు: మండలంలోని మల్లుపల్లి గ్రామంలో కుర్మ సంఘం భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. కురుమ యువ చైతన్య సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మామిడి సంజీవ్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో కుర్మ ఆత్మ గౌరవ భవనాలను నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు సాయిబాబా, ప్రధాన కార్యదర్శి చిన్న ర్యాప శ్రీకాంత్, ఉపాధ్యాక్షులు స్వామి, గంగాధర్ మహేష, సాయి రవికుమార్, మల్లేషు, రాకేషు తదితరులు పాల్గొన్నారు.

సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలి



రాజంపేట: మహిళా సంఘాల ఆర్థికంగా బలోపేతం కావాలని ఐకేపీ డీపీఎం రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండల మహిళా సంఘ భవనంలో లక్ష్మీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సభ్యులు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, భాగయ్య, రమేష్, స్వామిలు పాల్గొన్నారు.

సకాలంలో సమావేశాలు నిర్వహించాలి



ఎల్లారెడ్డి: నిబంధనల మేరకు 60 నుంచి 90 రోజుల్లోగా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నిబంధనలు ఉన్నా ఆ మేరకు ఎందుకు సమావేశాలు నిర్వహించడం లేదని వైఎస్ ఎంపీపీ నర్సింలు ప్రశ్నించారు. శుక్రవారం ఎంపీపీ మాధవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 90 రోజులు దాటినా సమావేశం నిర్వహించక పోవడాన్ని వైస్ ఎంపీపీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ నేలపైనే కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. 90 రోజుల్లోగా సమావేశం నిర్వహించినట్లు ఎంపీపీ తీర్మాన ప్రతిని చూపించడంతో ఆయన తన ఆందోళనను విరమించారు.

విరాళాలతో రోడ్డు ఏర్పాటు



నిజాంసాగర్ (జుక్కల్): పంట పొలాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా స్పందించలేదు. దీంతో చేసేది ఏమీలేక జుక్కల్ మండలం బస్వాపూర్, బంగారు పల్లి గ్రామాలకు చెందిన కొందరు రైతులు విరాళాలు సేకరించి పంట పొలాలకు రోడ్డు వేసుకున్నారు. రైతుల ఇబ్బందులను పట్టించుకోక పోవడంతో ఎకరానికి రూ. వెయ్యి చొప్పున విరాళాలలు సేకరించి రోడ్డు వేసుకున్నట్లు రైతులు వెల్లడించారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ర్యాలీ

సదాశివనగర్: మండలంలోని మర్కల్ గ్రామంలో శుక్రవారం మహిళా డిగ్రీ గురుకుల కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణపై నియంత్రణ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధిక, వైస్ ప్రిన్సిపాల్ మాణిక్యరేఖ, ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శివప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి అనిత తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలి



ఎల్లారెడ్డిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సురేందర్



రాజంపేటలో ప్రశంసా పత్రాలతో సర్పంచ్‌లు, కార్యదర్శులు



లింగంపేటలో..



రామారెడ్డి మండలంలో..

- సర్పంచ్‌ల సన్మాన సభలో పలువురు ప్రజాప్రతినిధులు
- జిల్లాలో పలు పంచాయతీలు జాతీయ స్థాయి పురస్కారాలకు ఎంపిక

సాక్షి, నెట్‌వర్క్: జిల్లాలో పలు గ్రామ పంచాయతీలు జాతీయస్థాయి పురస్కారాలకు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఇతర ప్రజాప్రతినిధులను శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా మద్నూర్‌లో జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే మాట్లాడుతూ గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలని సూచించారు. సీఎం కేసీఆర్ కలలు కన్న రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల రూపు రేఖలను పూర్తిగా మార్చిసి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం పురస్కారాలకు ఎంపికైన పంచాయతీ సర్పంచ్‌లను సన్మానించారు. ఎల్లారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే జాజాల సురేందర్ సర్పంచ్‌లు, కార్యదర్శులను సన్మానించారు. నిస్వార్థ సేవతోనే గుర్తింపు లభిస్తుందని రామారెడ్డి ఎంపీపీ దశరథ్‌రెడ్డి పేర్కొన్నారు.

ఉత్తమ సేవలిందిస్తేనే గుర్తింపు లభిస్తుందని రాజంపేట మండల ఎంపీపీ లింగాల స్వరూప అన్నారు. బాన్సువాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. పురస్కారాలు అందుకున్న సర్పంచ్‌లు మ రింత ఉత్సాహంతో పని చేయాలని నస్రుల్లాబాద్ ఎంపీపీ పాల్య విఠల్ పేర్కొన్నారు.



నస్రుల్లాబాద్‌లో..



మద్నూర్‌లో అవార్డు అందిస్తున్న ఎమ్మెల్యే సింధే



జుక్కల్‌లో..



బాన్సువాడలో సర్పంచ్, కార్యదర్శిని సన్మానిస్తున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



దోమకొండలో అవార్డులు అందుకున్న సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు

రాహుల్ గాంధీపై అనర్హత వేటు అన్యాయం



కామారెడ్డిలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు నమోదు చేసి అనర్హత వేటు వేయడం కుట్రలో భాగమేనని ఆ పార్టీ నేతలు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. పెద్దకొడప్‌గల్‌లో మాజీ ఎమ్మెల్యే గంగారాం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ముందు నిరసన దీక్ష చేశారు. కామారెడ్డిలోని గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎదుగుదలను చూసి బీజేపీ నేతలు రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బాన్సువాడలో నియోజకవర్గం ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజు ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు.



పెద్దకొడప్‌గల్‌లో..



బాన్సువాడలో గాంధీ విగ్రహం వద్ద..

విద్యార్థులకు కిట్లు అందజేత



లింగంపేట: మండలంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు ఆయుష్ హెల్త్ కిట్లను డాక్టర్ విజయ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

దోమకొండ: మండలంలోని సీతారాంపల్లి కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు శుక్రవారం ఆయుష్ కిట్లను అందజేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జాలిగాం నాంపల్లి, కేజీబీవీ ప్రిన్సిపల్ మమత, ఆయుష్ వైద్యులు శ్రీనివాస్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

కామారెడ్డి అర్బన్: ప్రభుత్వ అందజేస్తున్న పోషకాహారానికి సంబంధించిన కిట్లను బాలికలు పూర్తిస్థాయిలో వినియోగించుకొని రక్తహీనత, అనారోగ్యాలు రాకుండా జాగ్రత్తపడాలని ఆయుష్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. టేక్రియాల్ కేజీబీవీలో పదో తరగతి విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జే.శంకర్‌రావు, పాఠశాల ప్రత్యేకాధికారి టి.లావణ్య, వైద్యులు కీర్తన, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: బాలికలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం న్యూట్రీషన్ కిట్లను అందిస్తోందని జిల్లా ఆయూషు కో–ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జంగంపల్లి గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణి చేశారు.

సేవే లక్ష్యంగా ప్రజలకు తాగునీరు

లింగంపేట: ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో భగీరథ యత్నం చేస్తున్నట్లు సఫల ఆర్గానిక్ సంస్థ సీఈవో, ప్రముఖ సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన మండలంలోని బోనాల్ గ్రామంలో ఆయన రూ. 4 లక్షల సొంత ఖర్చుతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలనే ఉద్దేశంలో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాలు కాపాడేందుకు స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి ఇప్పటి వరకు పలు గ్రామాల్లో సొంత నిధులతో వందకు పైగా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుశీల, జెడ్పీటీసీ శ్రీలత, సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి

సదాశివనగర్: విద్యార్థులు కష్టపడి చదవాలని సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో తన సొంత డబ్బులతో నిర్మించిన డైనింగ్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ భాను మతి, ఎస్ఎంసీ చైర్మన్ దోకూరి రాంరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన



రాజంపేట: ఆరేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రాజంపేట పోలీస్ స్టేషన్ సందర్శించారు. షీ టీమ్, డయల్ 100 తదతర వాటి పనితీరు గురించి ఎస్‌హెచ్‌వో రాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఎంసీ చైర్మన్ అంకంశ్యాంరావ్ ఉన్నారు.

అధికారులకు మెమోలు ఇవ్వండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి: పరిశుభ్రతకు మారు పేరు తెలంగాణ రాష్ట్రమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందన్నారు. సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన వివిధ శాఖలకు చెందిన అధికారులకు కలెక్టర్ ద్వారా మెమోలు జారీ చేయాలని ఎంపీడీవోను ఎమ్మెల్యే ఆదేశించారు. పోచారం ప్రాజెక్టు నీరు ఖరీఫ్‌లో చివరి ఆయకట్టు వరకు చేరేలా తగిన చర్యలను తీసుకోవాలని నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ ఉషాగౌడ్, ఏఎంసీ చైర్మెన్ నారాయణ, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో నారాయణ, డీఎల్‌పీవో సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మరికొన్ని కులవృత్తులకు ఉచిత విద్యుత్

భిక్కనూరు: సీఎం కేసీఆర్ హయాంలో కులవృత్తిదారులకు పెద్ద పీట వేశారని ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ అన్నారు. శుక్రవారం భిక్కనూరుకు చెందిన పలువురు వడ్ల కుమ్మరులకు పార్టీ కండువా వేసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంప గోవర్దన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రజక, నాయీ బ్రాహ్మణుల కులవృత్తుదారులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లే త్వరలో ఆ పథకాన్ని మరిన్ని కులాలకు వర్తింపజేసేందుకు సీఎం కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారని వెల్లడించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ నాగభూషణంగౌడ్, ఉపసర్పంచ్ బోడ నరేషు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అంబల్ల మల్లేషం, గ్రామపంచాయతీ కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్ ,ఆలయ పునర్‌నిర్మాణ కమిటీ డైరెక్టర్ బస్వయ్య తదితరులు పాల్గొన్నారు.



గంప గోవర్దన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వడ్ల కమ్మరి కులస్తులు

పోటా పోటీగా కుస్తీ పోటీలు



పిట్లం: మండలంలోని చిల్లర్గి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ రమేష్ అధ్యక్షతన కుస్తీ పోటీలు నిర్వహించారు. పోటా పోటీగా నిర్వహించిన కుస్తీ పోటీలను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

పిట్లం: సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విజయ్ కొండ సూచించారు. శుక్రవారం పిట్లం సంతలో ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు.



ఆధ్యాత్మికం

బోనమెత్తి.. మోకాళ్లపై నడిచి



నాగిరెడ్డిపేట: ఉగాది జాతర ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని గోపాల్‌పేటలో ఓ భక్తురాలు శుక్రవారం నెత్తిన బోనమెత్తుకొని శ్రీనల్ల పోచమ్మ ఆలయం వరకు మోకాళ్లపై నడుచుకుంటూ వెళ్లి అమ్మవారికి బోనం సమర్పించారు. మెదక్ పట్టణానికి చెందిన కొంగరి బాలమణి కొన్నేళ్లుగా అమ్మవారికి బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని స్థానికులు తెలిపారు.

దావల్‌మల్కపల్లిలో..

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని దావల్‌మల్కపల్లి గ్రామంలో శుక్రవారం బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.

వైభవంగా నల్లపోచమ్మ ఉత్సవాలు



నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని కొమలంచ గ్రామంలో నల్లపోచమ్మ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. శుక్రవారం ఆలయ ఆవరణలో మల్లయోధులకు కుస్తీ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంగారెడ్డి, సాదుల సత్యనారాయణ, బాల్‌రెడ్డి, ఇస్మాయిల్, విఠల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి పాదయాత్ర



మద్నూర్: మండలంలోని ప్రసిద్ధి చెందిన సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయానికి పలువురు భక్తులు పాదయాత్రగా తరలివెళ్లారు. జుక్కల్ మండలం కేంరాజ్‌కల్లాలికి చెందిన హనుమాన్ దీక్షాపరులు, భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్ దేశాయ్, జ్ఞానేశ్వర్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

సాయిమందిరంలో చండీహోమం

కామారెడ్డి రూరల్: మండలంలోని ఉగ్రవాయి షిరిడీ సాయి ప్రేమ మందిరంలో శుక్రవారం చండీహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు బచ్చు విజయ్‌కుమార్, డాక్టర్ శ్రీనివాస్, మల్లయ్య, పొన్నాల నర్సింలు, జగదీశ్వర్, వీరప్ప పాల్గొన్నారు.

మండలి డిప్యూటీ చైర్మన్‌కు ఆహ్వానం



భిక్కనూరు: మండల కేంద్రంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మ ఆలయం ఉత్సవాల్లో భాగంగా 31న నిర్వహించనున్న కల్యాణోత్సవానికి హాజరు కావాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌ను భిక్కనూరు ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బండి రాములు, సర్పంచ్ తున్కి వేణు, ప్రతినిధులు గజ్జెల భిక్షపతి, నంద రమేషు, సాయిలు, సిద్ధరాములు, నర్సింలు, బాబు, రమేషు, రవి పాల్గొన్నారు.

మత్తడిపోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



లింగంపేట: మండల కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన మత్తడి పోచమ్మ అమ్మవారిని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ దర్శించుకొని పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ప్రధాన రహదారి నుంచి ఆలయం వరకు సిమెంట్ రోడ్డు వేసేందుకు రూ. 2 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

సరస్వతి ఆలయంలో భక్తుల కిటకిట



కామారెడ్డి రూరల్: ఇల్చిపూర్ శివారులోని సరస్వతి మాత ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు దత్తాత్రిశర్మ, విజయ్‌పాండే, సురేష్‌పాండేల ఆధ్వర్యంలో కుంకుమ అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్ పటేల్, కోలాల సిద్దాగౌడ్, రొండ్ల నారాయణ రెడ్డి, మహేష్, రాములు, భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆలయ హుండీ లెక్కింపు

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో హుండీ ఆదాయం రూ. 3.42 లక్షలు వచ్చినట్లు ఈవో ప్రభురాంచంద్రం తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, డైరెక్టర్ కామటి నర్సయ్య పాల్గొన్నారు.

మద్నూర్: మండలంలోని హనుమాన్ ఆలయ హుండీని శుక్రవారం లెక్కించారు. రూ. 2.74 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నర్సింలు గౌడ్ తెలిపారు.

వేతనాలు సకాలంలో చెల్లించాలి

కామారెడ్డి టౌన్/సదాశివనగర్: జిల్లాలోని గ్రామ పంచాయితీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో శంకర్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అవధూత నరేందర్, నాయకులు భూంపల్లి భూపాల్, సుతారి రవి, ఆకుల భరత్ తదితరులు పాల్గొన్నారు. సదాశివనగర్‌లోనూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ప్రైవేటు బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి: పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఓ ప్రైవేట్ బ్యాంకును ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, జెడ్పీటీసీ ఉషాగౌడ్, ఏఎంసీ చైర్మెన్ నారాయణ పాల్గొన్నారు.

టీబీని నివారించాలి

బాన్సువాడ టౌన్: పట్టణంలోని ఎస్టీ బాలికల వసతి గృహంలో శుక్రవారం నెహ్రూ యువ కేంద్రం, సేవ సంఘ్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా టీబీ అనే అక్షరాలతో విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో యువకేంద్రం వాలంటీర్ సునీల్ రాథోడ్, వార్డెన్ విజయ భారతి, పద్మ, వరలక్ష్మీ పాల్గొన్నారు.

చలో విద్యుత్ సౌధకు తరలిన ఉద్యోగులు

మద్నూర్/భిక్కనూరు: విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధన కోసం చేపట్టిన చలో విద్యుత్ సౌధలో భాగంగా ట్రాన్స్‌కో ఉద్యోగులు హైదరాబాద్ తరలివెళ్లారు. కార్యక్రమంలో ఉద్యోగులు బలరాం, అనిల్, స్వామి పాల్గొన్నారు.

కారు అద్దాల ధ్వంసం

నస్రుల్లాబాద్: బీర్కూర్ మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఆరు కార్ల అద్దాలను ధ్వంసం చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

కామారెడ్డి అర్బన్: పోటీ పరీక్షల కోసం కేంద్ర గ్రంథాలయంలో సిద్ధమవుతున్న 500 మందికి ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ పి.రాజేశ్వర్, కార్యదర్శి బుగ్గారెడ్డి అన్నారు. ఆత్మ స్థైర్యం కొల్పోవద్దని ఈ సందర్భంగా వారికి ఆయన సూచించారు.

పేపర్ లీకేజీకి ప్రభుత్వం బాధ్యత వహించాలి

దోమకొండ: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి ప్రభుత్వం బాధ్యత వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు చింతల రాజేష్, ప్రధాన కార్యదర్శి పన్యాల రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ఆస్పత్రిని సందర్శించిన కాయకల్ప బృందం

దోమకొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని శుక్రవారం రాష్ట్ర కాయకల్ప బృందం పరిశీలించింది. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలు, పరిసరాల పరిశుభ్రత గురించి వివరాలు సేకరించారు.